దరఖాస్తుల వెల్లువ

● ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రజాప్రతినిధులు ● దరఖాస్తులు స్వీకరించిన అధికారులు

బిజినేపల్లి, డిసెంబర్ 28 : రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం నిర్వహించిన గ్రామసభల్లో ఆరు గ్యారెంటీలకు దరఖాస్తులు వెల్లువెత్తాయి. సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన ఆదేశంతో గ్రామాలు, పట్టణాల్లో అధికారులు దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. జిల్లాలో ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. బిజినేపల్లి మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరూ ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని గుడ్లనర్వ, వట్టెం, అల్లీపూర్, మమ్మాయిపల్లిలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆరు రోజుల పాటు కౌంటర్లు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీవో కృష్ణయ్య, తాసీల్దార్ శ్రీరాములు, ఎంపీవో రాములునాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

తిమ్మాజిపేట:చేగు ంటలో ప్రజల నుంచి దరఖాస్తులుస్వీకరిస్తున్న అధికారులు

తిమ్మాజిపేట మండలంలో...

తిమ్మాజిపేట, డిసెంబర్ 28 : మండలంలోని నాలుగు గ్రామాల్లో 789 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. తిమ్మాజిపేటలో 369, చేగుంటలో 104, గొరిటలో 160, గుమ్మకొండలో 156 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, నోడల్ అధికారి గోవిందరాజులు, ఎంపీడీవో కరుణశ్రీ, తాసీల్దార్ మోహన్, సర్పంచులు వేణుగోపాల్‌గౌడ్, సత్యం, మురళీధర్‌రెడ్డి, ఎంపీవో బ్రహ్మచారి, ఎంపీటీసీ లీలావతి తదితరులు పాల్గొన్నారు.

తాడూరు మండలంలో..

తాడూరు, డిసెంబర్ 28 : మండల కేంద్రంతోపాటు ఇంద్రకల్ ఆయా గ్రామాల్లో గురువారం ప్రజాపరిపాలన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎంపీడీవో గంగమోహన్ తెలిపారు. తాడూరులో 654 దరఖాస్తులు, ఇంద్రకల్‌లో 321 దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈవో ఉషా, ఎంపీడీవో గంగమోహన్, తాసీల్దార్ ప్రమీళ, డిప్యూటీ తాసీల్దార్ మహబూబ్‌అలీ, సర్పంచులు యాదమ్మ, రమణ, సింగిల్ విండో చైర్మన్ సమ్మద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

కొల్లాపూర్ మండలంలో..

కొల్లాపూర్ రూరల్, డిసెంబర్ 28 : మండలంలోని ఎల్లూరు, కొల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పలువార్డుల్లో గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలకు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఎల్లూరులో ఎంపీపీ భోజ్యనాయక్, ఎంపీడీవో మోహన్, సర్పంచ్ లక్ష్మీదేవమ్మ స్వీకరించారు. పట్టణంలోని 10వ వార్డులో కమిషనర్ రాజయ్య, వైస్ చైర్మ న్ మహిముద్‌బేగం, కౌన్సిలర్ రహీం పాషా ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. 15వ వార్డులో కాంగ్రెస్ పార్టీ నాయకులే ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి అధికారులకు అందజేశారు.

పెంట్లవెల్లి మండలంలో..

పెంట్లవెల్లి, డిసెంబర్ 28 : మండలంలోని పెంట్లవెల్లి, జటప్రోల్ గ్రామాల్లో గురువారం అధికారులు ఆరు గ్యారెంటీలకు సంబంధించి లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తాసీల్దార్ జమీల్ ఆధ్వర్యంలో 11 కౌంట ర్ల ద్వారా 450 దరఖాస్తులు స్వీకరించారు. జటప్రోల్‌లో ఎంపీడీవో రామయ్య 262 దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీవో భరత్, మండల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పెద్దకొత్తపల్లి మండలంలో..

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 28 : ఆరు గ్యారెంటీలను పేదలకు అందించడమే ప్రజాపాలన కార్యక్రమ ఉద్దేశమని ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, జెడ్పీటీసీ గౌరమ్మ అన్నారు. మండలంలోని మరికల్, కల్వకోల్, పెద్దకొత్తపల్లి గ్రామాల్లో గ్రామసభలను వారు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, తాసీల్దార్ యూసుఫ్‌అలీ, ఎంపీడీవో కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కోడేరులో 838 దరఖాస్తులు..

కోడేరు, డిసెంబర్ 28 : మండల కేంద్రంతో పాటు ఎత్తం గ్రామంలో ప్రజాపాలనలో 838 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో బాల చంద్ర సుజన్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రావణ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో..

ఉప్పునుంతల, డిసెంబర్ 28 : మండల కేంద్రంలో గురువారం ప్రజాపాలన దరఖాస్తులను అధికారులు, ప్రజాప్రతినిధులు స్వీకరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్ రావు, సర్పంచ్ సరితారెడ్డి, ఎంపీపీ అరుణ తదితరులు పాల్గొన్నారు

పెద్దకొత్తపల్లి : మరికల్‌లో మాట్లాడుతున్నఎం పీపీ ప్రతాప్‌గౌడ్

కల్వకుర్తిలోద రఖాస్తులుస్వీకరిస్తున్న ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

అర్హులందరికీ ఆరు గ్యారెంటీలు

● కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, డిసెంబర్ 28 : ఆరు గ్యారెంటీలను అర్హులందరికీ అందిస్తామని కల్వకుర్తి ఎమ్మె ల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం కల్వకుర్తి మున్సిపాలిటీ జేపీ నగర్‌లో ఎమ్మెల్యే ప్రజాపాలన ప్రారంభించారు. దరఖాస్తులను స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్‌కార్డు లేకున్నా అర్హులు తమ దరఖాస్తులు ఇవ్వాలని చెప్పారు. ఆరుగ్యారెంటీల అమలులో ఎలాంటి పైరవీలు ఉండవని, దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, కౌన్సిలర్ హుమ్లీ హన్మానాయక్, రైతు సంఘం నాయకుడు భాస్కర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాహుల్, చంద్రకాంత్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ అశ్రిత్‌కుమార్ పాల్గొన్నారు. అలాగే కల్వకుర్తి మున్సిపాలిటీలో 22 వార్డులకు ముగ్గురు అధికారులను ఇన్‌చార్జీలుగా నియమించారు. ప్రతి వార్డులోదర ఖాస్తులనుస్వీ కరించారు.

కల్వకుర్తి మండలంలో..

కల్వకుర్తి రూరల్, డిసెంబర్ 28 : కల్వకుర్తి మండలం మార్చాల, తర్నికల్ గ్రామాల్లో గురువారం ప్రజాపాలన ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభమైంది. తర్నికల్‌లో తాసీల్దార్ ఇబ్రహీం, సర్పంచ్ పాండుగౌడ్ దరఖాస్తులు స్వీకరించారు. మార్చాలలో ఎంపీడీవో ఆంజనేయులు, ఎంపీపీ సామమనోహర, వైస్ ఎంపీపీ గోవర్ధన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రెండు గ్రామాల్లో 716 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఎల్‌పీవో పండరినాథ్, ఏవో శ్రీలత తదితరులు ఉన్నారు.

వెల్దండ మండలంలో..

వెల్దండ డిసెంబర్ 28 : పేదలకు అండగా నిలిచేందుకే ఆరు గ్యారెంటీలకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం వెల్దండలోని జీపీ కార్యాలయంలో సర్పంచ్ భూపతిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రజలు దరఖాస్తులను అందించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ బాలాజీసింగ్, ఆర్డీవో శ్రీనివాసు లు, తాసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో శ్రీనివాసులు, నాయకులు వెంకటయ్యగౌడ్, సంజీవ్‌కుమార్, జంగయ్యయాదవ్, మోతిలాల్, జయప్రకాశ్, రవీందర్‌రావు, శ్రీను, రాజుయాదవ్, రషీద్, హరికిషన్ తదితరులు ఉన్నారు.

884 దరఖాస్తులు..

చారకొండ, డిసెంబర్ 28 : మండలంలో చారకొండ, జూపల్లి, సిరసనగండ్ల గ్రామాల్లో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. చారకొండలో 325, జూపల్లిలో 421, సిరసనగండ్లలో 138 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో జయసుధ పేర్కొన్నారు. కార్యక్రమంలో చారకొండ సర్పంచ్ విజేందర్‌గౌడ్, తాసీల్దార్ ప్రమీల, ఎస్సై రవి, డీటీ విద్యాధరి, ఎంపీవో , కార్యదర్శులు ఉన్నారు.

పరిశీలించిన డీఆర్‌డీవో..

వంగూరు, డిసెంబర్ 28 : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల కోసం గురువారం మండలంలోని వంగూరు, ఉల్లంపల్లి, రంగాపూర్, రంగాపూర్ తండాలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. అడిషనల్ డీఆర్‌డీవో లక్ష్మీనారాయణ రంగాపూర్‌లో, జెడ్పీటీసీ కేవీఎన్ రెడ్డి వంగూరులో పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కిరణ్మయి, ఎంపీడీవో విజయభాస్కర్, సర్పంచులు ఝాన్సీ, బక్కయ్య, లావణ్యతోపాటు అధికారులు పాల్గొన్నారు.

సిరసనగండ్లలో కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

● అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ

చారకొండ, డిసెంబర్ 28 : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని చారకొండ, శిరసనగండ్లలో ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారెంటీలకు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు అర్హులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదేవిధంగా కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అంతకుముందు సిరసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ ప్రమీల, ఎంపీడీవో జయసుధ, డీటీ విద్యాధరి, ఎంపీవో వెంకటేశ్, మాజీ జెడ్పీటీసీలు వెంకట్‌గౌడ్, భీముడునాయక్, మండల అధ్యక్షుడు బాల్‌రాంగౌడ్, ఎంపీటీసీ లక్ష్మణ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, దర్గారెడ్డి, నర్సింహారెడ్డి, రమేశ్ రెడ్డి, వెంకట్‌రెడ్డి, జైపాల్ పాల్గొన్నారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట టౌన్, డిసెంబర్ 28 : పట్టణంలోని వివిధ వార్డుల్లో ఆరు గ్యారెంటీల దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహాగౌడ్, మున్సిపల్ కమిషనర్ శ్రీహరి రాజు, కౌన్సిలర్ మన్నుపటేల్, కాంగ్రెస్ నాయకులు రాజేందర్, కిశోర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అమ్రాబాద్‌లో 18 కౌంటర్లు..

అమ్రాబాద్, డిసెంబర్ 28 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో గ్రామపంచాయతీల వద్ద దరఖాస్తులను మండలాధికారులు స్వీకరించారు. అమ్రాబాద్‌లో, మన్ననూర్ గ్రామాల్లో ఎంపీడీవోలు రామ్మోహన్, శంకర్‌నాయక్ అవగాహన కల్పించారు. అనంతరం అమ్రాబాద్ సర్పంచ్ శారదాశ్రీను, పదర సర్పంచ్ ప్రవీణ్, మన్ననూర్ సర్పంచ్ శ్రీరాంనాయక్ ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. అమ్రాబాద్‌లో 18, మన్ననూర్‌లో 14 కౌంటర్లు ఏర్పాటు చేశారు. అలాగే కొత్త రేషన్‌కార్డులకు, రేషన్‌కార్డులో కొత్తగా పేరు నమో దు చేసుకునే వారు మీ సేవలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో అమ్రాబాద్ ఎంపీవో వెంకటయ్య, తాసీల్దార్ శ్రీకాం త్, ఉప తాసీల్దార్ రావూఫ్, పదర జెడ్పీటీసీ రాంబాబునాయక్, ఎంపీటీసీలు శ్రీనివాసులు, బాలమ్మ, ఉపసర్పంచ్ రఘురామాచారి, వైస్ ఎంపీపీ ప్రణీత, ప్రత్యేకాధికారి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

బల్మూరు మండలంలో..

బల్మూరు, డిసెంబర్ 28 : ప్రజాపాలనలో భాగంగా మొదటి రోజు 1,225 మంది దరఖాస్తు చేసుకున్నట్లు ఎంపీడీవో దేవన్న, తాసీల్దార్ సలీమొద్దీన్ గురువారం తెలిపారు. బల్మూరులో 704, కొండనాగులలో 521దరఖాస్తులు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, ఎంపీవో చంద్రశేఖర్, ఏఈలు సుధాకర్‌రావు, శ్రీనివాసులు, సర్పంచులు రేవతి, శివశంకర్ పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల, డిసెంబర్ 28 : ఆరు గ్యారెంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ పీ లింగమ్మ అన్నారు. గురువారం మండలంలోని అంబట్‌పల్లిలో సర్పంచ్ రవిశంకర్ అధ్యక్షతన ప్రజాపాలన సభ నిర్వహించారు. కార్యక్రమంలో డీపీవో కృష్ణ, సింగిల్ విండో చైర్మన్ హన్మంత్‌రెడ్డి, ఎంపీడీవో గీతాంజలి తదితరులు పాల్గొన్నారు.

నడింపల్లిలో గ్రామసభ..

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 28 : మండల పరిధిలోని నడింపల్లి, బొమ్మనపల్లి, పుల్జాల గ్రామాల్లో గురువారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. పెద్ద ఎత్తున గ్రామస్తులు దరఖాస్తులు అందజేశారు. ఎంపీడీవో మధుసూదన్‌గౌడ్, తాసీల్దార్ పాండునాయక్, ఎంపీవో వెంకటయ్య ఆధ్వర్యంలో లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. నడింపల్లిలో 132, బొమ్మనపల్లిలో 215, పుల్జాలలో 255 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ కృష్ణకిశోర్, సీఐ అనుదీప్, ఎస్సై గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఖర్చుల వివరాలు అందించాలి

● జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్‌బాబు

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 28 : ఇటీవల నిర్వహించిన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఈనెల 29న ఉదయం 10:30గంటల్లోగా ఖర్చుల వివరాలను కలెక్టర్ కార్యాలయంలో సమర్పించి, ఎన్నికల వ్యయ పరిశీలకుల సమక్షంలో అకౌంట్స్ తుది నిర్ధారణ చేసుకోవాలని శాసనసభ ఎన్నికల ఖర్చుల నిర్వహణ కమిటీ నోడల్ అధికారి, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్‌బాబు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికలకు సంబంధించి ఖర్చుల వివరాలు, అకౌంట్లు సమర్పించని అభ్యర్థులు ఆరేండ్ల వరకు ఎలాం టి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనర్హులుగా ప్రకటించబడుతారని, జిల్లాలోని నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ అభ్యర్థులు తప్పనిసరిగా ఖర్చుల వివరాలను సమర్పించాలని సూచించారు.

రామాలయంలో పూజలు

కొల్లాపూర్ రూరల్, డిసెంబర్ 28 : కొల్లాపూర్ పట్టణంలో సీతాసమేత కోదండరామస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాస మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ధనుర్మాస మాసంలోని 12వరోజు పూజ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వేద పండితులు కుంకుమార్చనలతో అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. పూజ కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

అందుబాటులో పెసర విత్తనాలు

బిజినేపల్లి, డిసెంబర్ 28 : మండలంలోని పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో పెసర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ ప్రభాకర్‌రెడ్డి గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. పెసర విత్తనం డబ్ల్యూ జీజీ-42 రకం ఉన్నాయని, కేజీ విత్తనం రూ.140లకు ఇవ్వడం జరుగుతుందన్నారు. కావాల్సిన రైతులు తీసుకెళ్లాలని సూచించారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, నేను అనగా శ్రీ వొగ్గు బాల్రాజ్ తండ్రి తిరుపతయ్య, తంగాపూర్ గ్రా॥, అచ్చంపేట మం॥, నాగర్‌కర్నూల్ జిల్లా, వాస్తవ్యులు స్వార్జితం కింద సంపాదించిన ఆస్తిని తనఖా పెట్టుకొని శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున దయచేసి ఎవరికైన ఆక్షేపణలు గాని ఆరోపణలు గాని ఉన్న యెడల 3 రోజుల లోపు సంప్రదించగలరు, లేనిచో ఈ ఆస్తి ఎటువంటి వివాదాలు లేనిదిగా పరిగణించి మా క్లయింటు ముందుకు సాగుతారు.

ఆస్తి వివరాలు: All that the ope plot no: 292 admeasuring 121 sq. Yds, in Sy No: 42/E,41A/1 situated at Tangapur Village, Achampet Mandal, Nagarkurnool District, **హద్దులు: ఉత్తరం:**ప్లాట్ నెం. 291, **దక్షిణము:** ప్లాట్ నెం. 293, **తూర్పు:** 25 ఫీట్ల రోడ్, **పడమర:** ప్లాట్ నెం. 270,

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం. సెల్: 9849415189

సద్గుణాలతోనే సమాజానికిమే లు

● పరిమళ పత్రీ
● కొనసాగుతున్న ధ్యాన మహాయాగం సభలు

కడ్తాల్, డిసెంబర్ 28 : సమస్త ప్రాణకోటికి విశ్వ నియమాలు ఒక్కటేనని, సద్గుణలు కలిగి ఉన్న వారికి భవిష్యత్ బాగుంటుందని పీఏఎస్ఎస్ఏం చైర్మన్ పరిమళ పత్రీ అన్నారు. మండల కేంద్రం సమీపంలోని కైలాసాపురి మహేశ్వర మహా పిరమిడ్‌లో ది పిరమిడ్ స్పిరిచ్‌వల్ ట్రస్టు చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పత్రీజీ ధ్యాన మహాయాగం గురువారం ఎనిమిదో రోజుకి చేరుకుంది. ఉదయం 5గంటల నుంచి 8గంటల వరకు నిర్వహించిన ప్రాతఃకాల ధ్యానంలో పరిమళ పత్రీ, పరిణీత పత్రీ, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ధ్యానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిమళ పత్రీ మాట్లాడుతూ నిత్యం ధ్యాన సాధనతో ఒత్తిడి తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. జంతు వధశాలలు మూతపడినప్పుడే ప్రపంచంలో శాంతి నెలకొంటుందని పేర్కొన్నారు. అనంతరం ప్రముఖ ప్రవచనకర్త నండూరి శ్రీనివాసరావు ప్రవచనలు, కళాకారులు నృత్య ప్రదర్శనలు, పిరమిడ్ మాస్టర్ల ప్రసంగాలు ధ్యానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పిరమిడ్ ట్రస్ట్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, సభ్యులు బాలకృష్ణ, హన్మంతురాజు, సాంబశివరావు, రాంబాబు, శివప్రసాద్, దామోదర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, మాధవి, జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కడ్తాల్ : ధ్యాన మహాసభలో పాల్గొన్న వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ధ్యానులు

ధ్యానముద్రలో మహిళ , యువకుడు

మాట్లాడుతున్న పరిమళ పత్రీ

సర్కారు దవాఖానలో కాన్పుల సంఖ్య పెంచాలి

● డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్

మాట్లాడుతున్నడీ ఎంహెచ్‌వో సుధాకర్‌లాల్

అచ్చంపేట రూరల్, డిసెంబర్ 28 : ప్రతి కాన్పు ప్రభుత్వ దవాఖానలోనే చేసేలా తగిన చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో సుధాకర్‌లాల్ అన్నారు. గురువారం ఏరియా దవాఖానలో వైద్యాధికారులు, పర్యవేక్షణ అధికారులు, వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వైద్య శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న కార్యక్రమాలన్నీ విజయవంతం చేయాలన్నారు. వందశాతం కాన్పులు ఆయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కాన్పు తేదీకి పది రోజులు ముందుగా దవాఖానలో చేర్చాలని సూచించారు. చెంచులందరికీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్లక్ష్యం చేయొద్దన్నారు. జన్యు లోపం కారణంగా సికిల్ వ్యాధి సంక్రమిస్తుందన్నారు. వాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రతి బుధ, శనివారాల్లో డ్యూ లిస్ట్‌ప్రకారం ప్రతి చిన్నారికి వ్యాక్సిన్ అందించి యూ విన్ పోర్టల్‌లో నమోదు చేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ తారాసింగ్, పోగ్రాం అధికారి ప్రదీప్, సీహెచ్‌వో అశోక్‌ప్రసాద్, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీస ంక్షేమపథ కాలు

● ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, డిసెంబర్ 28 : అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఆరు గ్యారంటీలు అందించడం జరుగుతుందని ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని 21వ వార్డు న్యూ టీచర్స్ కాలనీ, మండలంలోని తూడుకుర్తి, శ్రీపురం గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా తూడుకుర్తి గ్రామసభలో మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలు పొందడానికి లబ్ధిదారులు ఏ కార్యాలయానికి వెళ్లాల్సిన అవసరం లేదని, అధికారులే ప్రజల వద్దకు వచ్చి కౌంటర్లు తెరచి దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. రేషన్‌కార్డులు లేని వారు ఆందోళన చెందవద్దని, తెల్లకాగితంపై రాసి కొత్త తెల్లరేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవచ్చని భరోసా కల్పించారు. గ్రామం మీదుగా నాగర్‌కర్నూల్ నుంచి వనపర్తికి ఈనెల 1వ తేదీ నుంచి బస్సు సౌకర్యం కల్పించనున్నట్లు హామీ ఇచ్చారు. కార్యక్రమం ప్రారంభం కాగానే ఆర్డీవో రామిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ యాదయ్య, ఎంపీడీవో కోటేశ్వర్ ఆయా గ్రామసభల్లో సీఎం సందేశాన్ని చదివి వినిపించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 10కౌంటర్లు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తాసీల్దార్ చంద్రశేఖర్, మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్ యాదయ్య, 21వ వార్డు కౌన్సిలర్ గీతారాణి, తూడుకుర్తి సర్పంచ్ నిర్మలమ్మ, ఉపసర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, శ్రీపురం సర్పంచ్ నిరంజన్ పాల్గొన్నారు.

గర్భిణులకుజా గ్రత్తలుత ప్పనిసరి

● జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుధాకర్‌లాల్

బిజినేపల్లి, డిసెంబర్ 28 : జిల్లాలోని ప్రతి బాలింత, గర్భిణుల ఆరోగ్య అమలు తీరుపై రాష్ట్ర పర్యవేక్షణ బృందం 10రోజులపాటు జిల్లాలో పర్యటించనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సుధాకర్‌లాల్ తెలిపారు. బిజినేపల్లి మండలంలోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం మండల ఆరోగ్య కార్యకర్తలకు రాష్ట్ర బృందంతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ప్రతి గర్భిణీ తప్పనిసరిగా ప్రభుత్వ దవాఖానలో ప్రసవించాలని, అనంతరం 18 నెలలపాటు సంబంధిత మహిళ ఆరోగ్య కార్యకర్త, ఆశకార్యకర్త తరచుగా ఆమెను ఇంటివద్ద సందర్శన చేస్తూ ఆరోగ్య సూచనలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో హార్మోన్ రాష్ట్ర టీం సభ్యులు డాక్టర్ సంధ్య, విజయ్‌కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు కృష్ణ, మాధురి తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కులను కాపాడాలి: ఏఎస్పీ

కోడేరు, డిసెంబర్ 28 : బాలల హక్కులను హరించడం చట్టప్రకారం నేరమని ఏఎస్పీ రామేశ్వర్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిరావుపూలే బీసీ బాలికల పాఠశాలలో మిషన్ వాత్సల్య బాల రక్షాభవన్ ఆధ్వర్యంలో గురువారం బాలల హక్కులపై అవగాహన సదస్సు, షీటీమ్స్ పట్ల బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఏఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో 18ఏండ్లలోపు వయస్సు కలిగిన వారికి రాజ్యాంగం ద్వారా వచ్చిన హక్కులను కాలరాస్తే చట్ట ప్రకారం నేరమవుతుందన్నారు. ఆకతాయిలు వేధింపులకు గురిచేస్తే పోలీసు షీటీమ్స్, 100, 1098, 87126 57676 నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. 21ఏండ్లు నిండిన వారికి వివాహాలు చేయాలని తెలిపారు. బాల్యవివాహాలను అరికట్టాలని, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలన్నారు. కార్యక్రమంలో షీటీమ్స్ జిల్లా అధికారి వెంకటయ్య, విజయలక్ష్మి, ఎస్సై పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం రానీయొద్దు

పెద్దకొత్తపల్లి, డిసెంబర్ 28 : గ్రామాల్లో విద్యుత్ అంతరా